**ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్, అమరావతి**

**గొరుసు శ్రీనివాసరెడ్డి vs యస్. కె. మహబూబ్ సుభాని,**

**తేదీ 28 జులై, 2021 న**

**బెంచ్: డి. రమేష్**

**గౌరవనీయులైన శ్రీ జస్టిస్ డి. రమేష్**

**సివిల్ రివిజన్ పిటిషన్ నంబరు. 123/2021**

**ఉత్తర్వులు:**

1. ఇక్కడ ఉన్న పిటిషనర్ O. S. 79/2006 లో E.P. No. 22/2014 లో నున్న E.A. No. 5/2020లో 1వ రెస్పాండెంట్/డిక్రీహోల్డర్.

2. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ , అనకాపల్లి ఫైల్ పై O.S. 79/2006లోని E.P. No. 22/2014 లో నున్నE. A. 5/2020లో ఇవ్వబడిన తేదీ 07-01-2020 నాటి నోటీసుని వ్యతిరేకిస్తూ పునర్విమర్శ చేయవలసినదిగా ఈ పిటిషన్ వేయడమైనది. పిటిషనర్ తనఖా ఆధారంగా తదుపరి వడ్డీతో రూ. 5,42,000/- మొత్తాన్ని తనకు ఇప్పించవలసినదిగా, ఇక్కడ రెస్పాండెంట్స్ నం.3 మరియు 4 కి వ్యతిరేకంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, అనకాపల్లి యొక్క ఫైల్ పై O.S.No.79/2006 దావాను దాఖలు చేశారు. జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, దిగువ న్యాయస్థానము 17.10.2006 న ప్రాధమిక డిక్రీని జారీ చేసి, ప్రతివాదులు డిక్రీ మొత్తాన్ని చెల్లించటంలో విఫలమైనప్పుడు 28.12.2012 న తుది డిక్రీ జారీ చేశారు. పేర్కొన్న తుది డిక్రీ మొత్తాన్ని చెల్లించటంలో ప్రతివాదులు విఫలమైనప్పుడు పిటిషనర్ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించి ఆ అప్పు తీర్చాలని ప్రార్థిస్తూ E.P.No. 22/2014 ను క్రింది న్యాయస్థానంలో వేశారు. తనఖా పెట్టిన ఆస్తి అమ్మకానికి వేలం 13.12.2019 న జరగాల్సి ఉంది. ఆ తేదీన 1వ మరియు 2వ రెస్పాండెంట్లు అంటే మూడవ వ్యక్తి క్లైమ్ పిటిషనర్లు, ఆర్డర్ 21 రూల్ 58 CPC క్రింద పిటిషన్ దాఖలు చేశారు. మొదట్లో ఆఫీసు దానిపై అభ్యంతరం తెలియపరుస్తూ తిరిగి పంపించింది. కానీ తనఖా దస్తావేజులో క్లెయిమ్ పిటిషన్ యొక్క బాధ్యతను నిర్ణయించకుండా, EP కోర్ట్ 3వ పక్షాలు దాఖలు చేసిన క్లైమ్ పిటిషన్ ను స్వీకరించి దానికి E.A. No.5/2020 గా నంబర్ వేయబడినది. దీనిని వ్యతిరేకిస్తూ ప్రస్తుత రివిజన్ దాఖలుచేయబడినది.

3. పిటిషనర్ తరఫున హాజరైన న్యాయవాది శ్రీ పి. రాజశేఖర్, మొదట అది చెల్లదు అని దిగువ న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసిందని మరియు అనేకసార్లు వాయిదాలు కూడా

ఇచ్చిందని, కానీ దానిమీద ఎట్టి నిర్ణయం తీసుకోకుండానే E.A.పిటిషనుకు నంబరు ఇచ్చి నేరుగా ఇక్కడ పిటిషనరుకు నోటీసు జారీచేసిందని కాబట్టి అది ఆర్డర్ XXI రూలు 58 CPC కి మరియు ఉన్నత న్యాయస్థానముల తీర్పులకు వ్యతిరేకం అని వాదించారు. అతని వాదనకు మద్దతుగా, అతను ప్రధానంగా టి. నబీ సబ్ వర్సెస్ జి. వెంకటేశులు మరియు మరొకరు, 2008 (4) ALD 770 లో నివేదించబడిన రెండు తీర్పులపై ఆధార పడ్డాడు. విజ్ఞత కలిగిన న్యాయవాది E. A. యొక్క నంబరింగ్ ఆర్డర్ XXI రూల్ 58 CPC కి విరుద్ధమని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. అది క్రింది విధంగా ఉంది:

ఆర్డర్ 21 రూల్ 58 CPC:

> క్లయిముల తీర్పు లేదా ఆస్తిని జప్తు చేయటానికి అభ్యంతరాలు-(1) ఏదైనా క్లయిము వేయబడినా లేదా ఆస్తి డిక్రీని అమలు చేయటంలో జప్తు చేయబడినా, ఆస్తి, జప్తు చేయటానికి అనర్హత కలిగి ఉందని అభ్యంతరపరిస్తే, అలాంటి క్లయిముగానీ, అభ్యంతరాలుగానీ ఇందులో చెప్పబడిన న్యాయ సూత్రాల ప్రకారం కోర్ట్ చేయటానికి వీల్లేదు.

4. అతని వాదనకు మద్దతుగా అతను డిక్రీని అమలు చేయటంలో ఆస్తిని జప్తు చేసినప్పుడు మాత్రమే పైన పేర్కొన్న న్యాయసూత్రం వర్తిస్తుందనే విషయం చెప్పినా పైన పేర్కొన్న తీర్పుపై ఆధారపడ్డారు మరియు ఇండియన్ బ్యాంక్, నిడదవోలు, కొవ్వూరు వర్సెస్ నల్లం వీరస్వామి మరియు ఇతరులు-2015 (1) ALD 278 తీర్పులో ఈ క్రింది విధంగా చెప్పారు:

M.S. దొరై సామి అయ్యర్ వర్సెస్ A.R. అరుణా చలం చెట్టియార్ (పైన పేర్కొన్న) లో మద్రాసు హైకోర్ట్, మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ టి. నబీ సబ్ వర్సెస్ జి. వెంకటేశులు (పైన పేర్కొన్న)లో, తనఖా డిక్రీలో, అమలు ప్రక్రియలో వేయబడిన E.P. లలో Or 21 R58 CPC క్రింద పిటీషన్లను వెయ్యటానికి అర్హతలేదని పేర్కొన్నారు.

M.S. దొరైసామి అయ్యర్ వర్సెస్ A.R. అరుణాచలం చెట్టియార్ (పైన పేర్కొన్న) “7........ఆర్డర్ 21 రూల్ 58, CPC క్రింద వేయబడిన అప్లికేషను తనఖా డిక్రీ అమలుచేయటంలో చెల్లదు. రూల్ 58 ఆర్డర్ 21 జప్తు ఉన్నప్పుడూ మాత్రమే వర్తిస్తుంది. తనఖా విషయంలో ఆస్తి జప్తు అన్న ప్రశ్నేలేదు మరియు ఈ కేసులో అటువంటి జప్తులేదు. ఫలితంగా ఈ అప్లికేషన్ చెల్లదు.” టి. నబీ సబ్ వర్సెస్ జి. వెంకటేశులు (పైన పేర్కొన్న) 2008 4 ALD 770, (2015) 1 ALD 278 “3........2వ ప్రతివాదిపై 1వ ప్రతివాది పొందిన డిక్రీ, తనఖా డిక్రీ కాబట్టి ఆర్డర్ 21 రూల్ 58 CPC అనే న్యాయసూత్రం వర్తించదు. కావున క్రింది కోర్ట్ ఉత్తర్వులలో జోక్యం చేసుకోనవసరం లేదు.

5. ఆర్డర్ 21 రూల్ 58 CPC ఈ క్రింది విధంగా పేర్కొంది.

   క్లయిముల తీర్పు లేదా ఆస్తిని జప్తు చేయటానికి అభ్యంతరాలు-(1) ఏదైనా క్లయిము వేయబడినా లేదా ఆస్తి డిక్రీని అమలు చేయటంలో జప్తు చేయబడినా, ఆస్తి, జప్తు చేయటానికి అనర్హత కలిగి ఉందని అభ్యంతరపరిస్తే, అలాంటి క్లయిముగానీ, అభ్యంతరాలుగానీ ఇందులో చెప్పబడిన న్యాయ సూత్రాల ప్రకారం కోర్ట్ చేయటానికి వీల్లేదు.

6. పైన చెప్పబడిన న్యాయసూత్రం ప్రకారం డిక్రీని అమలు చేయటంలో జప్తు చేయబడిన ఆస్తిపై క్లయిములు, అభ్యంతరాలు ఉన్నప్పుడు మాత్రమే పై న్యాయ సూత్రం వర్తిస్తుందనేది స్పష్టమైనది.

7. తనఖా డిక్రీని జారీ చేసినప్పుడు తనఖా చేసిన ఆస్తి ఆ వ్యక్తికి చెందినది అనే దానిపై ఆధారపడి తీర్పునిస్తారు. తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించటానికి ఎటువంటి జప్తు అవసరంలేదు కాబట్టి, ఆర్డర్ 21 CPC యొక్క రూల్ 58 క్రింద ఎటువంటి క్లయిమ్ పిటిషన్ వెయ్యనవసర్లేదు. అయితే సాధారణంగా ఆర్డర్ 21 CPCలో ఉన్న ఇతర నిబంధనలు (రూల్ 58, 83, 89 తప్ప) తనఖా డిక్రీని అమలు చేయటానికి వర్తిస్తాయి. తనఖా డిక్రీని అమలు చేయటంలో భౌతిక ఆస్తిని విక్రయించకుండా కేవలం నిరాకార హక్కు మాత్రమే విక్రయించబడుతుంది. దీనికి విరుద్ధంగా మనీ డిక్రీని అమలు చేయటంలో భౌతిక లేదా నిజమైన ఆస్తి అమ్మకానికి తీసుకురాబడుతుంది. పేర్కొన్న తీర్పును పరిశీలించిన తరువాత మరియు ఆర్డర్ XXI రూల్ 58 CPC ప్రకారం తనఖా డిక్రీ జారీ చేయబడినప్పుడు, మరియు తనఖా పెట్టిన ఆస్తి అమ్మకానికి తీసుకురావటానికి ఎటువంటి జప్తు అవసరం లేదని మరియు ఆర్డర్ XXI రూల్ 58 CPC క్రింద ఎటువంటి క్లయిము పిటీషన్ వర్తించదని స్పష్టం చేస్తుంది.

8. 1 నుండి 4 వరకు రెస్పాండెంట్స్ కు నోటీసులు అందచేసినప్పటికీ, రెస్పాండెంట్స్ 1 మరియు 2 తరఫున ఏమీ చెప్పలేదు. రెస్పాండెంట్స్ 3 మరియు 4 తరఫున మాత్రమే వకాలతనామాను దాఖలు చేసి, దిగువ న్యాయస్థానం ఎటువంటి సమస్యను నిర్ణయించలేదని, కేవలం నోటీసులు మాత్రమే జారీ చేసిందని, ఇక్కడ ఉన్న పిటీషనర్లు రివిజన్ కి బదులు క్రింది న్యాయస్థానములో పిటీషను చెల్లదనే అభ్యంతరాలను

వ్యక్తపరచవచ్చని, కావున I.A. వెయ్యటం తప్పా కాదా అనే విషయం నిర్ణయించటం గురించి ఈ కేసు రిమాండు చేయవలసినదిగా వాదన చేశారు.

9. న్యాయవాదులు చేసిన పై సమర్పణలను మరియు పిటిషనర్ వాదనని సమర్ధిస్తూ, న్యాయవాది ఆధారపడిన తీర్పులను పరిశీలిస్తే, తనఖా డిక్రీ జారీ చేసిన తరువాత ఎటువంటి క్లయిము పిటీషనులను Or 21 R 58 CPC క్రింద చెల్లవని స్పష్టమైనది. కాబట్టి రెస్పాండెంట్లు 1 మరియు 2 దాఖలు చేసిన క్లయిము పిటీషనులు చెల్లవు. తదనుగుణంగా సివిల్ రివిజన్ పిటీషన్ అనుమతించబడినది. మరియు ఎక్జిక్యూషన్ పిటిషనును కొనసాగించవలసినదిగా గౌరవనీయ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, అనకాపల్లిని సూచించటమైనది. ఖర్చులు లేవు.

దానికి కొనసాగింపుగా, ఈ పిటీషన్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటీషనులు ఏవైనా ఉంటే మూసివేయబడతాయి.

----------జస్టిస్ డి. రమేష్, తేదీ:28-7-2021

దిగౌరవనీయ శ్రీ జస్టిస్ డి. రమేష్ సివిల్ రివిజన్ పిటీషన్ నం.123 ఆఫ్ 2021 తేదీ 28-7-2021.